## ఈ వారం కథ

డా.కాలువ మల్లయ్య



# పని-మనిషి

‘‘పని చేసేదాన్ని పనిది... పని పోరని పిలిత్తేందట...? ఈనె సంగతేందో అర్థమే కాదు...'' చదువేత్తె ఉన్నమతి పోయిందన్నట్టుంది ఈనె విషయం...! బాగా సదువుకున్నోడు గద... గోరెడంత వెర్రున్నట్టుంది... పనిచేసేదట పని మనిషట... ఆమెను పనమ్మాయని పిలువన్నట... మర్యాదివ్వన్నట... దాన్ని నెత్తికెక్కించుకొని పూజించుమంటడేమొ...! ఈనె అలుసుజూసుకోని పని మనుషులకింత టెక్కు పెరిగింది. ఎంతయిన గింత ఎడ్డోల్లుంటరా...? ఈనె సదువుకున్నడన్నట్టేకని ఎడ్డోడే... పనిమనిషిని పెట్టుకున్నప్పుడు దానికన్ని పనులు చెప్పకుంటెట్ల...? కూసుండవెట్టి జీతమిచ్చుడా...? గౌరవమట గౌరవం... పనిదానికేం గౌరవం...? ఎవ్వలన్న విన్నా నవ్వుతరు...''

గొణుగుతూ బట్టలు దులుపుతుంది కమల... కొన్ని మాటలు పైకే వినబడ్తున్నాయి... ఆమె ముఖంలో కోపముంది... నవ్వూ ఉంది...

గిసోంటి మనిషిని నేనెక్కడ చూల్లేదు... పనిమనిషి గారూ రండి పని చెయ్యండమ్మా అనన్నేమొ...! ఎంత మాయకుడేనె...? ఆరోజు... ఆరోజు... రొండేండ్ల కింద... పనిమనిషిని పెట్టుకుంట నంటేమన్నడు...? ఏదేదో వాదించిండు...

అదేదో వినరాని మాటయినట్టు ముఖంపెట్టాడు జాషువా... ‘‘ఏంది... ముఖమంతెట్లనో పెడ్తిరేంది...?'' అంది కమల.

‘‘ఇంటేమంత పనుందని పనిమనిషి కావాలోయ్...! వండుక తినుడు... ఇంటి పని... ఇంతే కదా...!''

భర్త మాటలు రుచించలేదు కమలకు...

‘‘మీకు గట్లనే అనిపిత్తది... ఇంట్ల పని తక్వ ఉందా... ఇంటి పని... పిల్లల సవరిచ్చుడు... బట్టలుతుకుడు... గివ్వన్ని వట్టిగనే ఐతయా...? అంతేకాకుండా మీరాఫీసరయ్యింద్రు... ఆఫీసరింట్ల పనిమనిషి లేకుంటే మన్నట్టు...?''

భార్య మాటలకు జాషువా నొసలు ముడతలు పడింది... కొద్దిసేపేం మాట్లాడలేదు.

‘‘పని వెళ్ళడంలేదు కాబట్టి పని మనిషిని పెట్టుకుందామనడంలో అర్థముంది... ఆఫీసర్లం కాబట్టి పనిమనిషిని పెట్టుకుందామనడమేం బాగుంది...? పోతే మనం దళితులం... పీడిత జాతినుంచి వచ్చిన వాళ్ళం.. మనకు పనలువాటే కదా...! పనిమనిషి లేకుంటేంబోతుంది...?''

భర్త మాటలకు చిర్రున లేచింది కమల...

‘‘మనం దళితులం... మనది పాలేర్ల వంశం... మరయితే మీరు నౌకరెందుకు చేస్తున్నరు?

మీరు పాలేరుంటె నేను ఎనుకంతుల కచ్చుకుంట కలుపుతీ సేదాన్ని... దళితులైతే పనిమనిషిని పెట్టుకోవద్దట... పనిచేసుకుంటనె ఉండన్నట... మీ మాటలెట్లున్నయంటె బొక్కకూర తింటున్నమని బొక్కలు మెడలేసుకోని తిరిగినట్టు...''. కోపంగా అంది... ఆ మాటలకు నీల్లు నమిలాడు జాషువా...

‘‘అవసరమయితే పనిమనిషిని పెట్టుకో... కాని ఆమెను మనిషోలె చూడాలె... పనిది పనిపోరని ఇష్టమున్నట్టు తిట్టద్దు... అలా చేస్తే నాకేం అభ్యంతరం లేదు...''

జాషువా మాటలకు నోరు తెరిచింది కమల... ఇలాంటి మాటలామె ఇంతవరకెక్కడా విన్నట్టు లేదు... భర్త దిక్కు ఆశ్చర్యంగా చూస్తుంది.

‘‘మనం మత్రమే అలా చేయాలని నా ఉద్దేశ్యం కాదు. ఎవరైనా సరే మనిషిని మనిషిగా చూడటం మంచిది. మన మీద ఆ బాధ్యత మరీ ఎక్కువుందంటాను... ఎందుకంటే మనం ఆ వర్గాలలోంచి వచ్చిన వాళ్ళం... మన మూలాలను మరచిపోయి ప్రవర్తించవద్దన్నదే నా ఉద్దేశ్యం... మనమెన్నో అవమానాలననుభవించాం... ఇతర్లకలాంటి అవమానాలు కలిగించకూడదన్నదే నా ఉద్దేశ్యం...!''

భర్త మాటలు ఆలోచింపదగ్గవి గానే తోచాయి కనులకు...

‘‘మరయితే నన్నేం చెయ్యమంటున్నరు...?''

‘‘మనిమనిషికి ఖర్చవుతుందని నేననడంలేదు... నీకు పనిమనిషవసరమనిపిస్తే మాట్లాడుకో... నేనిదివరకే చెప్పినట్టు ఆమెను మాత్రం ‘మనిషి'గా చూడాలి...''

‘‘సరే...'' అని లోపలికెళ్ళిపోయింది కమల... ...

టవల్‌తో సోఫాలు దులుపుతున్న కమల తనలోతానే నవ్వుకుంది... తన భర్తకెన్నో సంగతులు తెలుసు... కాని అదో రకం... అయినెను మంచోడనుడా...? చెడ్డోడనుకునుడా...? పనిమనిషిని పెట్టుకుంటనంటె ఎన్ని చెప్పిండు...? తను పనిమనిషని పెట్టుకున్నది నిజమే... కాని దాన్ని తిట్టినా, పనిపోరన్నా కోపానికత్తడు...

పనిమనిషి రాజమ్మ కోసం ఎదిరి చూస్తుంది కమల... గీ పనిమషోటి... ఎంతకురాదు... నగానికెక్లోపని తను జేసుకునుడే... అన్ని దొబ్బిపోవుడైతె బరో బరే... ఎంతకు రాదేంది రాజమ్మ...? మహారాణికద...! గంత జెప్పనెందుకత్తది...? ఏంజూసుకొనో గంత మురిపెం...? గా సంగతే అయితె తోనంటె నన్నే అన్నడు... పనిమనిషయినంత మాత్రాన మంచిగుండద్దా...? తన కష్టం తాను చేసుకోని బతుకుతంది... ఎవ్వలకెందుకు తలవంచుకోనుండాలె చెప్పు అన్నాడు...

రాజమ్మ పనే నయ్యముంది... నాలుగైదిండ్లు చేసుకుంటె వెయ్యి రూపాయలత్తయి... గా మాటే తనంటె వెయ్యి రూపాయలకే మత్తున్నయమ్మా తిని దీర్ఘాలు తీసింది. తన మేధావి భర్త దానికే వత్తుగా మాట్లాడిండు... సరెగని గిన్నెప్పుడు రావాలె...! గీపనంతెప్పుడు గావాలె... గిది తొందరగత్తె మంచిగుండు... ఐయ్యాల్లాదివారం గద...! పనిమనిషి దొర్సాని గూడ సెలవు తీసుకుంటదా ఏంది...? ఆదివారమన్నట్టేకని తనకు సెలవేది...? అప్పి చెయ్యి ఇవ్వి చెయ్యని ఇంకింతెక్కోపనే ఉంటది.

ఆదివారంనాడు తనకు పనెక్కువే... పనిమనిషికే పనెక్కువే. ఇడ్లీ పాత్ర స్టవుమీదుంది. పిల్లలందీసుకొని బజారుకు పెయిండేనె... కూరగాయలు దెత్తడు. మటన్ దెత్తడు... కూరగాయలన్ని పిజుల సర్దిపెట్టాలె... మటన్ వండి పెట్టాలె... కమ్మగ వండి పెట్టాలె... ఇప్పుడత్తెనే వేడి వేడి ఇడ్లీ మీదికెగవడ్తందరు... ఆదివారమయినా తనకు సెలువు లేదు... పనిమనిషికి సెలువు లేదు. ఛీ- ఛీ- తనేంది పనిమనిషితోని పోల్చుకుంటంది... పనిమనిషికి సెలువేంది...?

ఈనె కన్నికావాలెగద... ఓసారి మాటమీదికెళ్ళి మాటచ్చి తనంది... ఈనె ఆదర్శంపాడుగాను... ఏమేమొ చెప్పిండు...

‘‘అవునోయ్! ఆడవాళ్ళకు ఆదివారం సెలవులేదు. పండుగ రోజు గూడ సెలవులేదు... పైగా ఆరోజుల్ల పనులెక్కువ... అందుకేగద సానుభూతి... పాపం స్త్రీ జీతబత్తెం లేని పనిమనిషోలె పనిజేత్తది... అందుకే నువ్వేపని జెప్పినా నేల జేత్తగద...! నాకు సమయం దొరుకుతే నీకు పనుల్లో సాయం జేస్త... భార్యాభర్తలిద్దరూ నౌకరిజేస్తె ఇంటిపని చెరిసగం చెయ్యాలంటాను నేను...

అందుకే ఆడవాళ్ళ పట్ల సానుభూతిగున్నట్టే పనిమనుషుల పట్ల గూడ సానుభూతి గుండాలంట నేను... నీలాంటి గృహిణి ఏ సెలవు లేకుండా పనిచేయడంలో కొంతయినా అర్థముంది... కుటుంబంకోసం, పిల్లలకోసం చేస్తున్నా

మన్న సంతృప్తయినా మిగుల్తుంది... మరి పనిమనిషికో? ఒక్క రోజు రాకున్నా తిట్టడం... ఆలస్యమైతే గొణగడం ఉంది కదా! అన్నాడు జాషువా... తానాశ్చర్యపోయింది.

పనిమనిషి గూర్చి భర్తతో ప్రస్తావించి కూడదనుకుంది.

తలుపుమీద టక్ టక్‌మన్న ధ్వని విని లేచి నిల్చుంది కమల... తలుపు తెరిచింది... ఎదురుగా పనిమనిషి... తక్కువ ధరదే అయినా కాటన్ షారీ కట్టుకొని అందంగా... ఇది పనిచేసుటానికచ్చిందా... అందం చూపుటానికా... తనలో తాననుకుంటూ అలాగే నిల్చుంది.

''దర్వాజ కెదురుంగ నిల్చొని చూడవద్దవి... లోపలికి రానియ్యవా? కొంచమంత పక్కకు జరుగు...'' అంది రాజమ్మ.

కమల పక్కకు జరిగితే లోపలికెళ్ళింది.

పాచిపని చేస్తూ బతికే రాజమ్మ అంత చలాకీగా అందంగా ఎలా ఉంటుందో...? ఆ మాట తన ఆదర్శాల భర్త నడిగింది...

''మనసొంటోల్లు పెట్టిందే తింటుంది... మనమిచ్చిన చీరిలే కడ్తుంది... అన్నీ తిన్నా మనమేమొ...?'' అంది కమల...

భార్య మాటలకు నవ్వాడు జాషువా...

''ఏందేమొ నవ్వబడితివి...?'' అంది ముఖం మాడ్చుకొని...

''నీకేం తక్కువైందోయ్...!మంచిగనే ఉన్నవుగద...!'' అన్నాడు.

''ఏదో తక్కువైందని కాదు... మంచిగ లేననీ కాదు... కాని చల్దిబొల్డి తినే రాజమ్మలాంటి వాళ్ళు అంత చలాకిగా, అందంగెట్లుంటరు...?''

''అండ్లనే ఉంది అసలు రహస్యం...'' అని చెప్పసాగాడు జాషువా.

''రాజమ్మలాంటి వాళ్ళు ఏం తిన్నా అది అరుగుటానికి తగినంత శ్రమ చేస్తారు... తిన్న తిండి శరీరానికి పడ్తుంది... ఒళ్ళు పెరగదు... ఓ బుక్క తక్కువయినా అది వాళ్ళకు మేలే చేస్తుంది... అదే మనం, మనలాంటి వాళ్ళున్నారనుకో... తినే ఆయిల్ పదార్థాలెక్కువ... చెమటకారే పనులు చేయడం తక్కువకదా...! అందుకే ఒళ్ళు పెరుగుతుంది. మన పెళ్ళయినప్పుడు నువ్వు రివటలా ఉండేదానివి... పిడికెడు నడుముతో ఎంతో అందంగా ఉండేదానివి. ఇప్పుడందంగా లేవని కాదు దానర్థం. ఒళ్ళు చేసింది. అందుక్కారణం తిండికి తగినంత శారీరక శ్రమ లేకపోవడం... అందుకే మార్నింగ్ వాక్‌లు, ఈవెనింగ్ వాక్‌లు చేయమని డాక్టర్ల సలహాలు... వాళ్ళకు ప్రకృతి, పని చాలా సమస్యలకు పరిష్కారం చూపుతుంది. అట్లని పనిమనిషులంతా అందంగా ఉంటారని కాదు... కడుపునిండా తిండి కూడా లేక అలమటిస్తున్నారెంతో మంది...'' భర్త ప్రతిమాటలోనూ వాళ్ళ పట్లే సానుభూతి...

''ఏందమ్మా! నిల్చొనే ఏందో ఆలోచిస్తున్నరు... అగో... ఇడ్లీ అయిపోయినట్టుంది... మూడుసార్లు విజిలేసింది గూడ ఇక పడ్తలేదా మీకు... స్టవ్‌నాపుజేత్తరా...? నేం జెయ్యన్నా...?''

అంది రాజమ్మ లోపలి గదులూడుస్తూముందు గదిలో కొచ్చి... ''నేను మాచేస్తగని నీ పని నువ్వు జెయ్యి...''

అని వంట గదిలో కెళ్ళింది కమల... స్టవ్‌నాపుజేసింది... రాజమ్మ ఊడ్వడం పూర్తిచేసి తడిగుడ్డతో తుడుస్తుంది...

వంట గదిలో పక్కకు చూసింది కమల...

చలన్నం... కూర చిన్న గిన్నెలో పెట్టున్నాయి... దాని మీద మూతలేదు. పనిమనిషికోసమేనుంచిన పదార్థాలవి...

పాపం రాజమ్మ... ఏదిచ్చినా తింటుంది... కాని తన భర్తే... ఏది పడితే అదివ్వవద్దంటాడు.

ఓసారి మూతలేకుండా ఉంచిన అన్నం, కూర చూసాడు జాషువా... అవెందుకని అడిగాడు...

''అవి పనిమనిషికోసం... మనం తినేవేం కాదు...''అంది కమల...

ఆ మాటలు విని ఆగ్రహోదగ్రుడయ్యాడు జాషువా...

''పనిమనిషికయితే ఏవి పడితే అవ్వే పెట్టాలా?

> **పనిమనిషికయితే ఏవి పడితే అవ్వే పెట్టాలా? ఈగలు, దోమలు, బల్లులు పారిన పదార్థాలయినా సరే పెట్టాలనుందా? ఇవి మనం తినగలమా చెప్పు... మనం తినగలిగేవయితేనే పనిమనుషులకు పెట్టాలి... మూతల్లేకుండా ఉంచిన కూడామెకు పెడ్తావా? ఏమైనా రోగాలొస్తే ఎవరు బాధ్యులు?**

ఈగలు, దోమలు, బల్లులు పారిన పదార్థాలయినా సరే పెట్టాలనుందా? ఇవి మనం తినగలమా చెప్పు... మనం తినగలిగేవయితేనే పనిమనుషులకు పెట్టాలి... మూతల్లేకుండా ఉంచిన కూడామెకు పెడ్తావా? ఏమైనా రోగాలొస్తే ఎవరు బాధ్యులు?

పనిమనిషయినంత మాత్రాన అంతహీనంగా చూడాలా?

అని తోకతొక్కిన త్రాచులా లేచాడు జాషువా.

మామూలు మనిషి కావడానికి చాలాసేపే పట్టింది.

అప్పట్నుంచి తాము తినగలిగే స్థితిలో ఉన్న పదార్థాలనే పనిమనిషికిస్తుంది కమల...

ఆయన వచ్చే యాల్లయింది...చూస్తె లొల్లే... అని అన్నం కూరల మీద మూతబెట్టింది.

ఇల్లు తుడవడం పూర్తిచేసి జోల్లు కడుగుతుంది రాజమ్మ. రాజమ్మ చేస్తున్న పనులను గమనిస్తూనే భర్త మాటలను జ్ఞాపకం చేసుకుంటుంది కమల...

తమ బంధువైనా ఊరి దళితుడు ఇంటికొచ్చాడు. ఆఫీసునుంచి జాషువా వచ్చేసరికి నేలమీద కూర్చొనున్నాడు. భార్యమీదికి లేచాడు జాషువా.

''దొరలు మనల్ని కింద కూచోబెట్టినట్టుగా మనం మన వాళ్ళనే కింద కూచోబెట్టడం దేనికి?'' అన్నాడు కోపంగా.

ఏమనాలో తోచక తలవంచుకుంది కమల.

''ఎన్నో అవమానాలను భరించాం మనం... అలాంటి అవమానాలు మనతోనే మనవాళ్ళు పొందకూడదన్న ఇంగిత జ్ఞానమైనా లేకుంటే ఎలా? కొంచెమో తీరుగ బతుకుతున్నంత మాత్రాన మన కండ్లు నెత్తికెక్కద్దు...''

ఊళ్ళో పాలేరయిన వ్యక్తిని సోఫాలో కూచోబెట్టడం సబబేనా అని భర్త నడిచే ధైర్యం చేయలేకపోయింది కమల...

''అమ్మా...చేతులన్ని పుండ్లోలయినయి... తస్సతస్సయినయి... మండుతన్నయి... బోల్లు కడగడం పూర్తిచేసి అంది రాజమ్మ.

ఆమె చేతులను చూస్తే జాలేస్తుంది కమలకు...

''అయితే నేనేం చేయాలి...?'' అంది ఏమనాలో తోచక

''ఏం చేయకుండలేను... చూడమంటున్న...''అని బట్టలుతకడానికి బాత్‌రూంలో కెళ్ళింది రాజమ్మ...

ముందు గదిలో సోఫాలో కూర్చుంది కమల...

తన భర్త ప్రిన్సిపుల్డ్ మనిషి... ఎవరినీ నొప్పించడు... ప్రతి పనిలోనూ మానవతా పరిమళం వెల్లివిరియాలంటాడు. రాజమ్మ మాటలు వినుంటే మందు ఇప్పించాలనేవాడు. ఇదువరకోసారి అలాగే జరిగింది.

పనిమనిషికి మందిప్పించడమేంటని అంది తాను.

''మనింట్లో పనిచేస్తున్నప్పుడు మనం కాక ఎవరిప్పిస్తారు మందు...?''

''మన ఒక్కరింట్లనే పనిచేస్తలేదు కదా...!''అని తానన్నా వినిపించుకోలేదు.

పనిమనిషని బయట కూచోపెట్టి టిఫిన్ పెట్టడం వద్దన్నాడు.

''వంటింట్లో అన్ని పనులు చేయొచ్చు... కాని అన్నం తినరాదు... ఇదేంటోయ్...'' అన్నాడు జాషువా.

అప్పట్నుంచి వంటింట్లోనే కూచోబెట్టి తినమంటుంది.

ఆమెకు ప్రత్యేకంగా గిన్నె, గ్లాసును పెట్టడం కూడా వ్యతిరేకించాడు జాషువా. ఎవరి గిన్నెలో వాళ్ళు తినడం లేదా అని ఒప్పించింది.

ఈరోజెందుకో కమల ఆలోచనలన్నీ పనిమనిషి, భర్త చుట్టే తిరుగుతున్నాయి.

ఓరోజు పనిమనిషి మీద దొంగతనం నేరం మోపింది కమల.

''మీకు పనిమనిషి మీద బాగ నమ్మకం. స్నానానికెళ్ళేటప్పుడు డైనింగ్ టేబుల్ మీద గొలుసు పెట్టెళ్ళిన... అది కనబడటంలేదు. ఇంట్లో పనిమనిషి తప్ప ఎవరు లేరా సమయంల...'' అంది.

''పనిమనిషి దొంగతనం చేసిందని నేననుకోను...''

ఈ విషయంలో భార్యాభర్తల మధ్య ఘర్షణే జరిగింది.

''ఒకరిమీద ఆరోపణలు చేసేముందు ఆ విషయం గూర్చి సరైన నిర్ధారణకు రావాలి. ఆ గొలుసెక్కడ పెట్టావో బాగా ఆలోచించుకో...

''ఓ పనిమనిషి మీదున్న నమ్మకం నామీద లేదా? నాకంటె మీకదే ఎక్కువయ్యిందా? అదే తీసిందంటే వినరెందుకు?''

''కమలా! పూర్తి నిర్ధారణ కాకముందే ఇతర్ల మీద ఆరోపణలు చేయడం సరైంది కాదు... అన్ని కష్టాలను, అవమానాలను చూసినవాళ్ళం మనం... ముందు మనల్ని మనం సరిచేసుకోవాలి. లేకుంటే ఈ చదువులకే అర్థంలేదు. గొలుసెక్కడ పెట్టావో సరిగ్గా వెతుకు...''

తుదకావస్తువు స్టీలు డబ్బాలో దొరికింది.

ఇప్పుడేమంటావు అని కమలను నిలదీయలేదు జాషువా.

భర్తపై మరింత గౌరవం పెరిగింది కమలకు.

పనిమనిషిపై చులకన భావమూ క్రమక్రమంగా దూరమవుతుంది.

''వచ్చేసాం... ఇడ్లీ రడీయే కదా...''అంటూ కూరగాయల సంచీ, పిల్లలతో లోపలికొచ్చాడు జాషువా...

''అమ్మా వేడి ఇడ్లీ దంచేస్తాం...'' అంటూ డైనింగ్ టేబుల్ దగ్గరికెళ్ళారు పిల్లలు...

''ఇంకొంచెం ఆగొస్తే సరిపోయేది కదా...! పనిమనిషెళ్ళిపోయేది...'' అంది కమల.

''ఎందుకు? పనిమనిషి మీద డామినేషన్ చేద్దామనా?''

(మిగతా 19వ పేజీలో)

వద్ద ఉన్న గుర్రములు, మగధ గుర్రములకు మూడురెట్లు. ఇదే విధముగా శిష్యుల వేషములలోనున్న గూఢచారులు కాశిలోని కీలక ప్రాంతములను సంచరించి తమకు అవసరమైన రహస్యములను సేకరించారు. ఆ తరువాత కాశీని వదిలిపెట్టి మరొక పుణ్యక్షేత్రమునకు వెళ్ళుతున్నట్లు నటించి మెల్లగా కౌశాంబి చేరి తాము సేకరించిన సమాచారమంతా యౌగంధరాయణునికి వివరించారు. ఈ విధముగా వత్సరాజు సైన్యము అన్ని జాగ్రత్తలూ తీసుకొని యుద్ధమునకు సన్నద్ధమైంది. ఈ లోపల బ్రహ్మదత్తుని యొక్క మంత్రి యోగకరండకుడు తన మాయోపాయములతో వత్సరాజు మార్గములో అనేక ఆటంకములను సృష్టించాడు. కాశీ రాజ్యమునకు చెందిన అందగత్తెలను బృందములు బృందములుగాచేసి కౌశాంబికి పంపించాడు. కొందరు చెలికత్తెలుగా చేరారు. కొందరు ఆయా రాజప్రముఖులకు ప్రియురాండ్రు అయినారు. మరి కొందరు నృత్య, గీత, వినోద కళాకారులుగా కౌశాంబిలో ప్రవేశించారు. యోగకరండకుడు అంతటితో ఆగలేదు. కౌశాంబి నుండి కాశికి వచ్చే మార్గములోగల అరణ్యములలో అనేక ఆటంకములను సృష్టించాడు. జల సరస్సులన్నీ విషపూరితము చేశాడు. మార్గమధ్యములో సైనికులకు ఆటవికుల వేషంవేసి అక్కడ అక్కడ నిలిపాడు. అయితే మహాప్రజ్ఞావంతులైన యౌగంధరాయణ రుమణ్వంతులు తమ స్వంత గూఢచారుల చేత ఈ విషయములను కూడా ముందే పసిగట్టారు. దారిలో విషలిప్తములైన బావులను మూసివేయించారు. చెరువులకు గండ్లుకొట్టారు. ఆటవిక వేషములలోనున్న శత్రువులను పట్టుకొని చంపివేశారు. గత కొద్దిరోజులుగా పరిచారికలుగాను, కళాకారులుగాను దేశములోనికి ఎవరెవరు చేరారో వారందరినీ బాధించి, ప్రశ్నలడిగి నిజనిర్ధారణ చేసుకొని వారిని నిర్మూలించారు. కాశికి వెళ్లి మార్గములోగల అన్నసత్రములలో యోగకరండకుడు తన వంట వాళ్లను నియమించాడు. వారు విషము కలిపిన భోజనములను సిద్ధము చేశారు. ఇలాంటిది జరుగుతుందని ముందే ఊహించిన యౌగంధరాయణుడు ఆయా భోజనాలయములన్నింటినీ తన సైనికులతో చుట్టుముట్టి ఆహార పదార్థములను ధ్వంసం చేశాడు. ఈ విధముగా యోగకరండకుని ఎత్తులకన్నింటికీ యౌగంధరాయణుడు రుమణ్వంతుడు పై ఎత్తులువేసి మార్గమును నిష్కంటకము చేసుకున్నారు.

కౌశాంబి సేనలకు కావలసిన నీటిని ఆహారమును తమ వెంటనే గుర్రములపైన ఒంటెలపైన తెచ్చుకున్నారు. బయట చిన్న పండుని కూడా తినవద్దని శాసించారు. ఈ విధముగా వత్సరాజు సైన్యము వెళ్ళి నాలుగు దిక్కుల నుండి వారణాసిని చుట్టుముట్టింది. అది చూచి యోగకరండకుడు నివ్వెరబోయాడు. తాను పంపిన విషకన్యలు ఏమైనారు? తాను నిలిపిన ఆటవిక సైనికులు ఎటుపోయారు? అన్నదాన సత్రములన్నీ ఏమైనాయి. సరస్సులు, బావులు ఒక్కటీ పనిచేయలేదా?

'మహామంత్రీ! ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటి?' అని ప్రశ్నించాడు బ్రహ్మదత్తుడు. ''మహాప్రభూ! మనము యుద్ధము చేయవచ్చు కానీ జయము మాత్రం వత్సరాజునే వరిస్తుంది. దీనివలన మనకు అటు అపకీర్తితోపాటు ఇటు సైనిక నష్టము కూడా తప్పదు. అందువలన దండోపాయముకన్నా ఇప్పుడు సామమే శ్రేష్ఠమైనది కాబట్టి



మనము అసలు యుద్ధమే చేయవద్దు. వారు నగరములోనికి ప్రవేశించకముందే మనము ఎదురుగా వెళ్ళి స్వాగతము చెబుతాము'' అన్నాడు.

యోగకరండకుడు అందుకు గత్యంతరం లేక అంగీకరించాడు బ్రహ్మదత్తుడు. వత్సరాజు పట్టపుటేనుగు వారణాసి పొలిమేరలకు చేరకముందే బ్రహ్మదత్తుడు మంగళవాద్యములతో వేద పురోహితులతో నీరాజనములతో ఎదురువెళ్ళాడు. ''స్వాగతము స్వాగతము వత్సమహారాజా! తమరు ప్రాచీ దిగ్విజయమునకు బయలుదేరారని విని నేను పరమానంద భరితుడనైనాను. నేను కాశీరాజును. మీరు సాంబమూర్తి భక్తులు ఈ విధముగా మనకు జన్మజన్మాంతర దైవీ సంబంధం ఉన్నది. ఇక్కడినుండి ముందుకు సాగడానికి ముందుగా మీరు మా ఆతిధ్యమును స్వీకరించాలి'' అన్నాడు యోగకరండకుడు.

''దానిదేముంది లెండి. మీ మంచితనము అతిథి ధర్మము మేము అడుగుఅడుగునా చూస్తూనే వస్తున్నాము. ఇప్పుడు ఇక్కడ ఆగి మీ అన్నము నీరు తీసుకోవడానికి తగిన సమయము లేదు. మీవంటి పెద్దలు ఎదురువచ్చి వత్సరాజుకు నమస్కరించి ఆయన దిగ్విజయ యాత్రను ప్రోత్సహించడమే మాకు చాలు మీరాజ్యమునుండి మమ్మల్ని ముందుకు సాగనివ్వడమే మాకు విజయ సూచన'' అన్నాడు యౌగంధరాయణుడు. ఈ లోపల కాశీరాజు వెళ్ళి యౌగంధరాయణునికి పాదాభివందనం చేశాడు. వత్సరాజునకు నమస్కరించాడు. ఈ విధముగా కాశీరాజు తన పరాజయమును అంగీకరించినట్లయింది. వత్సరాజు వెంటనే బ్రహ్మదత్తుడిని తన పట్టపుటేనుగుపైకి ఎక్కించుకున్నాడు. ఎట్టి రక్తపాతము లేకుండానే కాశీ రాజ్యం వత్సరాజ్యమునకు సామంతరాజ్యమైంది. వత్సరాజు అనేక రత్నములతో కాశీరాజును సత్కరించాడు. నిజమే శూరులు విశాల హృదయముకలవారే కాదు నమస్కార ప్రియులు కూడా.

ఈ విధముగా వత్సరాజు కాశీ రాజ్యమును దాటి తూర్పు దిశగా పయనించాడు. ఆయన ఒక ప్రచండ ప్రభంజనము వలె ముందుకు సాగాడు. సుడిగాలి వచ్చినప్పుడు చిన్న చిన్న గరికపోచలు తల వంచుతాయి. కాని నిటారుగా నిలబడిన పెద్ద చెట్లు మాత్రము కూకటి వ్రేళ్ళతో పెళ్ళగింపబడుతాయి. అదే విధముగా వత్సరాజు సైన్యము అనే ప్రభంజనమునకు చిన్న చిన్న రాజులందరూ తల వంచారు. పెద్ద పెద్ద రాజులందరూ మట్టికొట్టుకుపోయారు. ఆ విధముగా కౌశాంబి సైన్యం వంగ దేశమును జయించింది. అక్కడ తన విజయమునకు సూచనగా వత్సరాజు జయస్తంభమును నాటాడు. ఆ స్తంభం చూచేవారికి సాగరము నుండి వచ్చిన నాగరాజు తన పాతాళ లోకమునకు అభయమును యాచిస్తున్నాడా అన్నట్లు ఉన్నది.

పాతాళము అంటే నేటి అమెరికా, మెక్సికో దేశములు. అక్కడ అస్తీకముని భారతదేశము నుంచి వచ్చిన నాగరాజులకు ఆశ్రయము కల్పించిన కథ మహాభారతంలో ఉంది కదా!

వత్సరాజు ఆ విధముగా ముందుకు సాగి కళింగదేశమును చుట్టుముట్టాడు. కళింగరాజు ముందుగానే నమస్కరించి కప్పము కట్టి సామంతుడైనాడు. ఈ విధముగా మహేంద్ర పర్వతమును తల వంచి వింధ్యపర్వత దిశగా పోయాడు. వింధ్యా పర్వతములు తన వెంట నడిచి వచ్చినవా అన్నట్లు ఉత్తుంగమాతంగములు వెంట రాగా వత్సరాజు సైన్యములు దక్షిణ భారతదేశములోనికి ప్రవేశించాయి. అక్కడ అరణ్య ప్రాంతములలోని శత్రువులను నిస్సార పాండురమైన శరత్కాల మేఘముల వలె అపగర్వితులను చేశాడు. ఆపై వెళ్ళి కావేరి తీరమును తాకాడు. చోళరాజు పాదాక్రాంతుడైనాడు. మురళ రాజ్యమును జయించాడు. సప్తగోదావరములో (నేటి కోనసీమ) వత్సరాజు ఏనుగులు నీరు త్రాగాయి. వాటి గండూష జలముతో సప్తగోదావరము నిండిపోయింది. ఆ తరువాత వత్సరాజు రేవా నదిని దాటి ఉజ్జయిని చేరాడు. అక్కడ చండమహాసేనుడు తన అల్లునికి ఘన స్వాగతం ఇచ్చాడు.

**(ఇంకా వుంది)**

---

*(9వ పేజీ తరువాయి)*

''నేనుకుంటే మాత్రం మీరు సాగనిస్తారా?'' అని నవ్వింది కమల.

పని పూర్తిచేసి వాళ్ళదగ్గరికొచ్చింది రాజమ్మ.

''ఇయ్యాల్ల సారు ఇంట్లనే ఉన్నదు గద...! సాన్రోజుల్నుంచి అడగాలనుకుంటన్న...''

''అడుగు రాజమ్మా... ఏం కావాలి?'' అన్నాడు జాషువా.

''జీతం సరిపోతలేదు సారూ...!'' అంది రాజమ్మ.

ఆమె నెత్తికెక్కుతుందా అనుకుంది కమల...

''గీపనికి రెండొందలు సరిపోతలెవ్వా...?'' అంది.

''వాటితో నేమొస్తున్న యమ్మా...!''

''టిఫిన్, టీ అన్నీ ఇస్తున్నం... ఇంకేం కావాలె?'' అంది కమల.

రాజమ్మే మన్లేదు...

''అయితే ఎంత పెంచమంటావు?''

''యాభై పెంచుండ్రి సారూ'' అంది రాజమ్మ.

''ప్రస్తుతానికి ఇరవై ఐదు పెంచుతున్నాం...''

ఆమె ముఖంలో ఆనందాన్ని చూసారా దంపతులు.

కమల ఇచ్చిన చలన్నం, కూర తీసుకొని వెళ్ళిపోయింది రాజమ్మ.

''ఏరుదాటినంక తెప్ప తగలేసినట్టు చేస్తలేరు మీరు... పెద్ద ఆఫీసరయుండీ గతాన్ని మర్చిపోక పనోళ్ల మీదంత సానుభూతి చూపుడు గొప్పసంగతే... అంది కమల.

''పనీ- మనిషీ!' మనిషి చేసిన పనివల్లే ఇంత నాగరికత నిర్మితమైంది... కొందరు పనిచేయడంవల్లనే ప్రజలంతా బతుకుతున్నారు... అన్ని ఉత్పత్తులకూ మూలం పనేకదా! అయితే ఎవరైతే పని చేస్తున్నారో వాళ్ళు తక్కువగా చూడబడటం ఈ దేశంలోని విషాదం... పని సంస్కృతిని గౌరవిస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది...''

భర్తను విస్ఫారిత నేత్రాలతో చూస్తుంది కమల.

''అవన్నీ నిజమే... కాని రాజమ్మ పనికి విలువ కట్టడంలో మీలో ఉంది పురుష దృక్పథం... ఆ పనిలెంత కష్టముందో, దాని విలువెంతో ఆ పనిని చేసిన నాకెరుక... నేనామె పెంచమన్న యాభై పెంచుతున్నా...'' అంది కమల.

తనసర్ధం చేసుకొని తన మార్గంలోకొచ్చిన కమలను ప్రేమగా చూసాడు జాషువా.

★